**International Journal of Academic Research**
**ISSN: 2348-7666; Vol.5, Issue-1, January, 2018**
**Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in**

# తెలుగు భాష: దశ – దిశ

**బయ్యు కాశయ్యు**
ఎం.ఏ., ఎం.సి.జె, బి.ఇడి,నెట్, సెట్

ఇంతకాలం తెలుగుభాషను ప్రత్యేక అంశంగా పట్టించుకోని తెలుగు మేధావులు ఇప్పుడు ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే చదువుకొన్న వర్గం తెలుగుభాష మీద గత పదేళ్లనుండి తీవ్రంగానే చర్చిస్తున్నది. మమ్మి డాడీల భాష మీద విసుగేసి వుండవచ్చు; చదువురాని వర్గాల పిల్లలు కూడా ఆమాటలే వల్ల కొంత అసహనం కలిగివుండవచ్చు. లేదా – ప్రపంచీకరణ వ్యామోహం ములకులై గుచ్చుకొని బాధించాయో ఏమోకాని, తెలుగుపై ప్రేమ పెరిగింది. పండితవర్గానికీ, కొందరు శిష్ట పండితులకి సవతి ప్రేమ అంకురించింది. ఇప్పుడు వారూ మాట్లాడుతున్నారు. భాషోద్యమ శిబిరాలకు వస్తున్నారు. బాగోలేని తెలుగు పరిస్థితికి బాధ చెందుతున్నారు. అయితే వారిలో తెలుగులోని సంస్కృతం స్థానంలో ఆంగ్లం వచ్చి చేరుతోందనీ నొచ్చుకుంటున్నారు. మరికొందరు నిజంగానే తెలుగుభాషపై మమకారంతో, భాషయుతం అనే భావనతో ఏకీభవించి తమవంతు కృషి చేయడానికి కలసి వస్తున్నారు.

కులవర్గాల ఉనికి భాషా సాహిత్యాల అస్తిత్వాన్ని పరిరక్షించడం కోసం ప్రజాస్వామికవాదంతో మాట్లాడుతున్నారు. మరికొందరు భాషా పవిత్రవాదులు మెల్లిమెల్లిగా తమ ముసుగుల్ని తామే తొలగించుకుంటున్నారు. కుల, లైంగికత, మతం, ప్రాంతం వంటి అంశాలకు చెందిన అస్తిత్వ భాషలను నిరాకరిస్తున్నారు. మర్తిస్తే వాటి వెనుకవున్న అశేష ప్రజారాసుల అస్తిత్వాన్ని గుర్తించవలసి వాళ్ళు బాధపడుతున్నారేమో. అందుకే వాటిని ఆలోచనల పరిధిలోకి కూడా రాకుండా ఆలోచిస్తున్నారు. అందులో కొందరు ఈ అస్తిత్వ విషయాలను కనబడినా అంతగా స్పందించడం లేదు. ఒకవేళ స్పందించవలసివస్తే అంశాలలోని భాషా సృష్టికర్తలైన శ్రమజీవి వర్గాలను పట్టించుకోనవసరం లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. వ్యక్తిగతంగా సామాజికంగా రెండు విధాలుగానూ ఈ ప్రవర్తనని కొనసాగిస్తున్నారు. ప్రామాణీకరణ అనో, భాష చెడుతుందనో ఏవో కుంటిసాకులు చూపి చర్చను అప్పటికి అక్కడ ఆపేస్తారు. ఇది ప్రగతిశీల రూపంలో కనిపించే అప్రకటిత వ్యూహం. పై వర్గాలకిది వెన్నతో పెట్టిన విద్య. వెన్నలారగించిన విద్యావంత శిఖామణులు చిన్నతనంలో అంటుకోకుండా పక్కనపెట్టిన 'అప్రాచ్యపుభాష'ని అంగీకరించడానికి కావలసిన సంస్కారాన్ని మాత్రం వీరేశలింగం, గురజాడ, గిడుగుల నుండి గ్రహించలేకపోయారు. గ్రహించిన 'భాషాశాస్త్రవాదులు' తమతమ వర్గపీఠాలకు అరిష్టం కావున మిన్నకుండిపోతారు. తద్వారా సహజంగా వికసించవలసినంతగా తెలుగు వికసనానికి నోచుకోవడం లేదు. ఇలాంటి స్వభావాలను తెలుసుకొన్న ప్రజలు అసలు 'తెలుగు, తెలుగు మీడియం చదువులే వద్దు బాబోయ్' అనుకొంటున్నారు. ఈ విధమైన స్పందన గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రతిధ్వనిస్తున్నది. ఇలాంటి ఒక విచిత్ర పరిస్థితి తెలుగుసీమ అంతటా నెలకొనివుంది.

ఇదే సమయంలో, తెలుగు లలితకళాతోరణంలో 'తెలుగు' పదాన్ని తొలగించే ప్రభుత్వ ఉత్తర్వు వల్ల కలిగిన ఆందోళన అంతా ఇంతా కాదు. సామాన్య ప్రజల్లో సైతం వ్యతిరేకత కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నది. తెలుగు భాషా సమాజం అంతటా ఈ ప్రకంపన వినిపించింది. అది ఆగ్రహానికి దారితీయకముందే ప్రభుత్వం జాగ్రత్తపడినా, అనిశ్చితి, అసహనం సామాజికుల్లో పెద్ద ఎత్తున వ్యక్తమయ్యాయి. ఈ పరిస్థితినే వారు 'దశ'గా భావించారు. సి.ఇ.ఒ. డా॥కె. రామచంద్రమూర్తి సరైన 'దశ'లో విజ్ఞతతో 'దిశ' గురించి ఆలోచించడానికి ఆస్కారం కల్పించారు. తెలుగు సమాజాన్ని ఆలోచింపజేయడానికి మాత్రం మంచి అవకాశం కల్పించింది. చాలామంది చూడడమే కాదు, ఆలోచిస్తున్నారని కూడ తెలిసింది.

నేరాల గురించి చూస్తున్నారని సామాన్య వీక్షకులను నేరభావాలకి దగ్గరగా తీసుకుపోతున్నాం అని గ్రహించాలి. సినిమాలకి పూజనీయ స్థానం కల్పించి, సినీ నటులే సమాజానికి గొప్ప నమూనాలుగా చూపడంవల్ల సమాజం ఏ విధంగా తయారు కాబోతున్నదో ఆలోచించాలి. మనిషి కోల్పోతున్న మంచి విషయాల గురించి ఫోకస్ చెయ్యాల్సినవాళ్ళు తెలియకుండానే వాటిని కప్పిపెడుతున్నామని గ్రహించాలి.

భాషా శాస్త్రవేత్తలు, పత్రికా రచయితలు భాషోద్యమ నాయకులు, సామాజిక శాస్త్రవేత్తలు, సాహితీవేత్తలు, రచయితలు, ఉపాధ్యాయులు, దళితోద్యమ నాయకులు ఇందులో పాల్గొన్నారు. వివిధ భావజాలాలకు చెందిన వారిని ఒక వేదికపైకి చేర్చడం విశేషమే. భాష అందరికీ ఒక్కటే. అయినా, భాషా దృక్పథాలు విభిన్నం. భాష ఒక అవసరం. తక్షణావసరాలు మాత్రం అందరివీ. నిజానికి ఈ ఆలోచనలు బహిరంగంగా పంచుకోవడం ఒక పారదర్శకత. ఎవరి నైజం, ఎవరి ప్రణాళిక, ఎవరి వ్యూహాలు వారివే. ప్రజల పన్నులతో జీతాలు తీసుకొనేవారు, జల్సా జీవితాలు గడిపేవారు, భాష విషయంలో ఎంత ప్రజావ్యతిరేకతతో ఉంటారో ఇలాంటి కార్యక్రమాలవల్ల తెలిసిపోతుంది. తమకు నచ్చని ఆలోచనని ఎవరైనా వ్యక్తం చేసినపుడు దానిని వక్రీకరించే స్వభావాలు కూడా ఈ కార్యక్రమాల వల్ల బహిర్గతమౌతాయి. లేని ఆలోచనల్ని ఇతరులకు ఆపాదించే వాళ్ళు కొందరుంటారు. నోటి మీద పరభాషల మందాన్ని గుర్తించమని కోరితే వాటిపై వ్యతిరేకత వద్దని హితవు చెప్పే వక్రీకరణ ప్రయత్నాన్ని కూడా నలుగురూ చూస్తారు. నిజానికి బాధ్యతాయుతంగా, ప్రగతిశీల స్వబావం ముసుగులో ప్రజా వ్యతిరేకత వంటి భావాలు కలిగిన వారిని ఈ కార్యక్రమం బట్టబయలు చేసింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆరోగ్యకరమైన రీతిలో భావాల ఘర్షణని ఆహ్వానించాలి. కాని, జరుగుతున్న దేమిటి? ఆయా ఛానెళ్ళు తమ తమ కుల, వర్గ, ప్రాంత ఆస్థాన పండితులను ఏరి కోరి పిలుచుకొంటారు. వారికే ప్రతిసారి బొట్టూ – బోనమూ. రాజకీయరంగానికి సంబంధించిన కార్యక్రమాల్లో ఇలాంటి ధోరణిని కొంత సహించవచ్చునేమోగాని, చరిత్ర, సంస్కృతి, సామాజిక రంగాలు, సాహిత్యం, భాష, మానవీయ కోణాలకు సంబంధించిన కార్యక్రమాల్లో ఇలాంటి ధోరణిని కొంత సహించవచ్చునేమోగాని, చరిత్ర, సంస్కృతి, సామాజిక రంగాలు, సాహిత్యం, భాష, మానవీయ కోణాలకు సంబంధించిన కార్యక్రమాలలో జాగ్రత్త వహించడం అవసరం.

ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో భాషపై కృషిచేసిన వారిని గుర్తించి ఇందులో పాల్గొనేలా

చేశారు. కాబట్టి విద్య, పరిపాలన, వివిధ మాధ్యమాలలో తెలుగుభాష గురించి అనేక కోణాలు వ్యక్తం అయ్యాయి. భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా, వక్తలు వేదిక మర్యాదని నూరుపాళ్లు కాపాడారు. కోపం, నిరసన వినిపించలేదు. అట్లాని, అంతా సజావుగా సాగలేదు. కల్పిత పరిభాష, పరభాషల ఆధిక్యత, ప్రాంతీయ భాషల ప్రశ్నవంటి అంశాలు కొద్దిపాటి ఉద్రిక్తత కలిగించినా, వాటిని సంయమనంతో నిర్వాకులు నడిపించారు. అందరి అభిప్రాయాలను తమదైన రీతిలో గౌరవించారు.

తెలుగు సరిహద్దులోని భాషే కాదు, వాటికి ఆవల వున్న సోదర ప్రజల గురించి కూడా ఆలోచించడం వల్ల సమగ్రతని సాధించారు. రాష్ట్రాలు, ప్రాంతాలు ఎన్నయినా భాషాజాతి ఒక్కటిగానే ఉండి, దక్షిణాన అన్ని రంగాలలో తెలుగువారి ప్రాధాన్యత పెరగాలని ఆశించారు. దళితుల భాషకి, స్త్రీల భాషకి తగు స్థానం లభించాలని కొందరు కోరారు. ప్రపంచీకరణ కాలంలో ఆంగ్లాన్ని ఎదుర్కొని నిలవడం అవసరం అన్నారు. అయితే, చదువుల భాష ఆంగ్లమైనా, విద్యార్థులు తెలుగు నేర్వడం, పెద్దలు నేర్పించడం అవసరమని గుర్తించాలని అన్నారు. యువత తెలుగుభాషకు దూరం కావడం బాధాకరమని, అందుకోసం ఏం చెయ్యాలో ఆలోచించాలని, పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నోటి భాష, రాతభాషల ప్రత్యేకతలని గుర్తించి, వాటిని కాపాడుకోవాలని చెప్పారు. కోయ విద్యార్థులకు తెలుగుభాష పేరుతో సంస్కృతపదాలను పాఠ్యాంశం ద్వారా నేర్పడం వల్ల వారు పడే బాధలను ప్రస్తావించారు. టీవీ యాంకర్ల భాష మారాలని నొక్కిచెప్పారు. ఆంగ్లపదాల వ్యామోహం, ఉపయోగం తగ్గాలని అందరూ అభిప్రాయపడ్డారు.

భాష తల్లిల వంటిది. దానిమీద ఇతరుల ప్రభావం, ఆధిపత్యం సహించని సంతానంలాగా అందరి భావాలు ఒక్కటయ్యాయి. పదాలువేరైనా అర్థం చేసుకొనే భాష ఒక్కటే అని అర్థమైంది. మహిళలు, వయసు తారతమ్యాలు, వర్గాలు, రాజకీయ దృక్పథాలు వేరైనా అందరూ కలిసి ఒక వేదికను పంచుకోవచ్చునని ఆశించిన ఛానెల్ నిర్వాహకుల ఆశ నెరవేరింది. ఆ ఆశపై ఆవరించిన ఆధిపత్య తెరలను గుర్తించడానికి ఈ వేదిక సహకరించిందనడం అతిశయోక్తి కాదు. కె. రామచంద్రమూర్తి వంటి నిర్వాహకులు ఉన్నందున కొన్ని సూచనలు చెయ్యాలనిపిస్తుంది.

అయిదు నిమిషాల సమయంలో ఒక గొప్ప తెలుగు మేధావి, ఒక గొప్ప రచయిత భాష గురించి ప్రేరణ మాటలు ఉంది. తెలుగువారి విలక్షణ సాంస్కృతికాంశాలను ప్రజలకు పరిచయం చెయ్యడం అవసరం. వేల ఏళ్లుగా అణచివేతకు గురై అంతరించిపోవడానికి సిద్ధంగా వున్న తెలుగు గిరిజన, జానపదకళలపై 'దశ-దిశ' చూడాలని ఉంది.

**ఉపయుక్త గ్రంథాలు:**

1. భాషా వరణం – జయధీర్ తిరుమలరావు
2. తెలుగు భాషా సమస్యలు – ప్రజాసాహితి.
3. పరిపాలన భాషగా తెలుగు – ప్రజాసాహితి.